
శ్రీరస్తు


కాశీ పంచకమ్

- భావార్థముతో -

శుభమస్తు




జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య విరచితం





అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

కాశీ పంచకమ్ - భావార్థముతో -

కాశీ పంచకమును రచించినవారు జగద్గురువులు శ్రీ ఆది శంకరులు.

కాశీ అనే పేరు తలచుకుంటేనే సకల పాపములు పటాపంచలు అవుతాయని ప్రతీతి. జగదీశ్వరుడైన ఆది శంకరుడు - విశ్వనాథుడుగా విశాలాక్షి, అన్నపూర్ణలతో సహా కొలువై ఉన్న పుణ్య ప్రదేశము " కాశి ". శివుని జటాజూటము నుండి జాలువారిన గంగ ప్రవహిస్తున్న ప్రదేశము కాశి. మణికర్ణికలో సహా అనేక పుణ్య తీర్థములు కొలువై ఉన్నది కాశీలోనే. మహా శ్మశానము కాశి.

అంత పవిత్రమైన కాశీ నగరాన్ని భౌతికముగా దర్శించి మనము మురిసి పోతుంటాము. జగద్గురువులు శ్రీ ఆది శంకరులు తన మనోనేత్రముతో ఎలా తిలకించారో ఇప్పుడు చూద్దాము.

01. మనో నివృత్తిః పరమోపశాంతిః
సా తీర్థవర్యా మణికర్ణికా చ।
జ్ఞానప్రవాహో విమలాదిగంగా
సా కాశికాహం నిజబోధరూపా॥

ఆత్మ సంబంధమైన నిజ జ్ఞానస్వరూపమై, మనసుకు శాంతిని ప్రసాదించే, జీవులకు ప్రశాంతతను కలిగించే పవిత్ర జలములలో మణికర్ణికగా, గంగ అనే జ్ఞానస్వరూపిణిగా విరాజిల్లే కాశికా పురమును నేను.

- - - === - - -

02. యస్యామిదం కల్పిత మింద్రజాలం
చరాచరం భాతి మనోవిలాసం।
సచ్చిత్సుఖైకా పరమాత్మరూపా
సా కాశికాహం నిజబోధరూపా॥

జ్ఞానస్వరూపమై, నిజమని భ్రాంతిని కలిగించే ఈ చరాచర జగత్తులో ప్రకాశ వంతమై, అంతులేని ఆత్మానందమును కలిగించే, సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపమైన కాశికా పురమును నేను.

03. కోశేషు పంచస్వధిరాజమానా
బుద్ధిర్భవానీ ప్రతిదేహగేహం।
సాక్షీ శివః సర్వగతో అంతరాత్మా
సా కాశికాహం నిజబోధరూపా॥

పరమాత్మ సాక్షాత్కార జ్ఞానమునై, భవానీ స్వరూపమనే దేహములో అయిదు చక్రములకు సంబంధించిన జ్ఞానమునై, ఇందుకు సాక్షిగా స్వయముగా పరమేశ్వరుడు నిలచి ఉన్న కాశికా పురమును నేను.

- - - === - - -

04. కాశ్యాంహీ కాశ్యతే కాశీ, కాశీ సర్వప్రకాశికా।
సా కాశీ విదితా యేన, తేన ప్రాప్తా హి కాశికా॥

కాశీ నగరము కాశిలోనే వసించి ఉన్నది. ఈ జ్ఞానమును పొందినప్పుడే జీవుడు కాశీనగరమును చేరుకొనగలడు.

- - - === - - -

05. కాశీక్షేత్రం శరీరం త్రిభువనజననీ వ్యాపినీ జ్ఞానగంగా
భక్తి శ్రద్ధా గయేయం నిజగురుచరణధ్యానయోగప్రయాగః।
విశ్వేశో యం తురీయః సకలజనమనః సాక్షీభూతో అంతరాత్మా
దేహే సర్వం మదీయే యది వసతి పునస్తీర్థమన్యత్కిమస్తి॥

నా శరీరమే కాశీ క్షేత్రమై, నా భక్తియే జ్ఞానమునకు ప్రతిరూపమైన గంగా ప్రవాహముగా ఎల్లెడలా ప్రవహించే మాతృ స్వరూపమై, నేను పొందిన జ్ఞానస్వరూపమైన నా ధ్యానమే గయా స్వరూపమై, నా గురువు యొక్క పాద సేవయే ప్రయాగయై, నాలో ఉన్న అంతరాత్మయే అన్ని జీవులలోనూ స్థిరుడై ఉన్న సర్వాంతర్యామి అయిన భగవత్ స్వరూపమైనపుడు నాకు ఇతర తీర్థములతో పని ఏమున్నది.

- - - === - - -

॥ ఇతి శ్రీమత్ శంకరభాగవతః కృతౌ కాశీ పంచకమ్ సంపూర్ణమ్ ॥

Kiron Type Institute





కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute